సంపుటి:2 ఆగష్టు-2011 సంచిక - 12

# అద్భుతఘడియ

మాసపత్రిక

ADHBHUTHAGHADIYA

## పంజాబ్ రాష్ట్రంలో గొప్ప అద్భుత మహాసభలు

### దైవజనులు మరియు వారి బృందానికి ప్రత్యేక ఆహ్వానం






### వాక్యం,గానం.మరియు ప్రార్థనలు







### వాక్యంలో లీనమైన ప్రజలు






### సంగీత విభావరి






### దురాత్మల శక్తుల నుండి విడుదల





# దైవజనుని వాక్యం ద్వారా ప్రభువుని అంగీకరించిన ప్రజలు



## ప్రత్యేక ప్రార్థనలు మరియు కౌన్సిలింగ్




## A.L.S Books Distidution



## సత్యసాక్షాలు




## సంగీత దర్శకుడు జేకిగారు





## దైవజనులు శాంతవర్ధన్‌గారు అన్వస్థతతో I.C.U. లో ఉన్నారు. పాఠకులందరు భారంతో ప్రార్థించమనవి

పంజాబ్ క్రీస్టియన్ ఫెడరేషన్ ప్రెసిడెంట్‌గారికి ప్రత్యేక ప్రార్థన



అద్భుతమైన సాక్ష్యం





సభలు ఏర్పాటు చేసిన కుటుంబం



భారత్ పాక్ సరిహద్దు సైనికాధికారులతో బిషప్.డా.శాంతవర్ధనగారి బృందం





**అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886**

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు

| శుభవార్త T.V. ఛానెల్లో | ఆరాధన T.V. ఛానెల్లో | సువార్త T.V. ఛానెలో | రక్షణ T.V. ఛానెలో | సువార్తవాణి T.V. ఛానెలో |
|---|---|---|---|---|
| ప్రతి సోమవారం<br>ఉదయం గం. 6-30 ని.ల కు | ప్రతి మంగళవారం<br>ఉదయం గం. 6-30 ని.ల కు | ప్రతి ఆదివారం<br>రాత్రి 7.30 | ప్రతి శుక్రవారం<br>రాత్రి 8 గం.ల | ప్రతి శనివారం రాత్రి<br>7.30 గం.ల |

Regd. No. : GTR/58/2009-2011
RNI. No. : APTEL/2008/26593

To

If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004. A.P. INDIA

Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 4th Line, GUNTUR - 522 004.

# అద్భుతఘడియ

Volume-12, August-2011

Chief adviser



అడ్రస్:
**అద్భుతఘడియ**
**మాస పత్రిక**
**పోస్టుబాక్స్ -306**
**హెనా మేన్షన్స్**
**222, కన్నావారితోట 4వ లైను,**
**గుంటూరు - 522004.**

సంవత్సర చందా రూ. 200/-లు.



## సంపాదకీయ శుభసందేశం

ప్రియమైన పాఠకులందరికి మన ప్రభువైన యేసుక్రీస్తు ఘనమైన నామములో శుభములు. 65వ స్వాతంత్ర్య దిన శుభాకాంక్షలు.

నా తండ్రిగారు మరియు మీలో అనేక మందికి ఆత్మీయ తండ్రిగారైనటువంటి దైవజనులు బిషప్.డా॥యం.యస్.శాంతవర్ధన్‌గారు తీవ్ర అస్వస్థతకు లోనైనారు. కిడ్నీలు మరియు ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. అయితే ప్రభువు 2005వ సం॥లో కీర్తన 91:14,15 వచనాల ద్వారా వాగ్దానమిచ్చి నెరవేర్చారు. దీర్ఘాయుష్షును యిస్తానన్నారు. యిచ్చారని నమ్మి స్తుతిస్తున్నాము. వాగ్దానము చేసిన దేవుడు నమ్మదగినవాడు. అప్పటినుండి తిరిగి ప్రభువు దేవజనులను తన పరిచర్యలో ఎంతో గొప్పగా వాడుకున్నారు. ప్రభువుకే మహిమ. ప్రభువు పని జరుగకుండా ఆపు చేయడమే సాతాను పని అని మనకందరికి తెలుసు. తిరిగి 2010 లో కూడా తీవ్ర అస్వస్థతకు గురై మూత్రం ఆగిపోయి 15 సార్లు డయాలసిస్ చేసినా జరగని కార్యము ప్రభువు యెషయా43:19,20 వచనాల ద్వారా ప్రభువు మాట్లాడి బలపరచి అదే రీతిగా మరుసటి రోజే 1900ml మూత్రం రాగలుగులాగున అద్భుతం జరిగించారు. యేసయ్యకే ఘనత, మహిమ కలుగును గాక!

గత సంవత్సరం నుంచి దైవజనులను యేసయ్య అనేక దూరప్రాంతాలకు తీసుకు వెళ్లి తన పరిచర్యలో వాడుకున్నారు. మలేషియా, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, పంజాబ్ మొదలగు సుదూరప్రాంతాలకు తీసుకెళ్లి దైవజనులను వాడుకొన్నారు. ప్రభువుకే మహిమ!

తిరిగి ఈ నెల అస్వస్థులయ్యారు. అయితే ప్రభువు వాగ్దానాలను నమ్మి ఎత్తిపట్టి స్తుతిస్తున్నాము. తిరిగి యేసయ్య మా తండ్రి గారిని సజీవంగా లేపి తన ఘనమైన పరిచర్యలో మరి గొప్పగా వాడుకుంటారని మా విశ్వాసం. యేసయ్య తిరిగి యెషయా43:13 ద్వారా "నేను కార్యము చేయగా త్రిప్పి వేయువాడెవడున అని" మా తల్లిగారితో మాట్లాడి మమ్ములను బలపరచారు. మేము నమ్ముతున్నాము. మనుష్యులకు అసాధ్యములైనవి దేవునికి సాధ్యములని యేసయ్యవారు తప్పక మా తండ్రిగారిని స్వస్థపరచి తిరిగి ఆయన సేవలో వాడుకొంటారని ప్రగాడంగా నమ్ముతూ ప్రార్ధనలలో మమ్మును బలపరుస్తున్న ఎల్షద్దాయ్ సంఘాల సభ్యులందరికి, మిగత సహోదరి, సహోదరులందరికి మా వందనాలు తెలియజేస్తున్నాము. మీ అందరి ప్రార్ధనలు కోరుచున్నాము. యెషయా42:8లో యిచ్చిన వాగ్దానము ప్రకారము "యెహోవాను నేనే ఇదే నా నామము మరి ఎవనికిని నా మహిమను నేనిచ్చువాడనుకాను". యేసయ్య మహిమ పొందుతారని ప్రగాఢంగా నమ్ముతూ ముగిస్తున్నాను.

ఇట్లు
ప్రభువు నందు మీ షాలి.

**ముఖ్య గమనిక:** పరిచర్య కోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో M.S.**శాంతవర్ధన్, 27-7-5, కన్నావారి తోట 4లైన్,గుంటూరు-52204.** అడ్రస్‌కు **పంపండి.** ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్ పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.

**ఆన్‌లైన్ అకౌంట్ నెం.:**10145262311
**గుంటూరు S.B.I.** నగరంపాలెం,
బ్రాంచి నంబర్ **4104**
అకౌంట్ హోల్డర్ **M.S.శాంతవర్ధన్**

INDIAN OVERSEAS BANK (IOB)
chandhramouli nagar branch-GUNTUR
Account NO.117801000003663
Account Holder: GOOD NEWS MESSENGERS

గమనిక : Online ద్వారా డబ్బు పంపేవారు ఖచ్చితంగా ఎప్పుడు, ఎంత డబ్బు ఎందుకు మాకు పంపారో వొక Post Card ద్వారా మాకు తప్పనిసరిగా తెలియజేయాలి.

ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. 200/-లు పంపించమనవి.



బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్

# మనకు తోడైయున్న దేవుడు

**యేసు ప్రభువు ఇమ్మానుయేల్ దేవుడు. ఇమ్మానుయేల్ అనగా దేవుడు మనకు తోడు అని అర్థం (మత్తయి 1:22-23).**

ఏదేను తోటలో నుండి ఆదాము. హవ్వలు వెళ్ళగొట్టబడింతర్వాత మానవుడు దేవుని సన్నిధికై ఆక్రోశిస్తునే వున్నాడు. తొలి సంబంధాన్ని పునఃప్రతిష్ఠించుకోవడానికి మానవుడు పడిన తాపత్రయమంతా అంతా యింతా కాదు. దేవుడు మానవున్ని తన స్వరూపంలో సృష్టించినందున స్వతఃసిద్ధంగా మానవుని అంతరంగములో దేవుని కొరకైన ఆశ, తృష్ణ దాగివున్నాయ్.

అటు దేవుడు కూడా మానవున్ని వదలిపెట్టలేదు. తనను విశ్వసించి, ఘనపరచి తనకు లోబడే వ్యక్తికోసం ప్రతితరంలో, ప్రతి యుగంలో దేవుడు ఎదురు చూస్తూనే వచ్చాడు. మానవుని సహవాసం కొరకు, స్నేహం కొరకు దేవుడు సదా ఆరాటపడ్తూనే వస్తున్నాడు.

'హనోకు' దేవుని స్నేహించి దేవునితో కూడా నడిచాడు. సహవాసం చేశాడు. అందుకని దేవుని హృదయం ఎంతో ఆనందంతో ఉప్పొంగింది. 65 సంవత్సరాలొచ్చేవరకు హనోకు ఎలా జీవించినా, 65 ఏండ్ల ప్రాయంలో ''మెతూషెల' అనే కుమారుని కన్న తరువాత మాత్రం 300 సంవత్సరాలు దేవునితో నడుస్తూ కుమారులను, కుమార్తెలను కన్నాడు. అతడు ఎంతగా దేవుని హృదయాన్ని దోచుకున్నాడంటే ఒకరోజు దేవుడు వున్న పళంగా అతన్ని పరలోకానికి తీసుకొని వెళ్ళిపోయాడు. (ఆది 5:21-24) (పరమ 4:9) హనోకు మరణాన్నిరుచి చూడలేదు. (యోవహను 6:58) అతడు దేవునికి ఇష్టుడని సాక్ష్యం పొందాడు (హెబ్రీ 11:5). నోవహు దేవుని దృష్టిలో కృప పొందిన వాడయ్యాడు. పాపభూయిష్టమైన భూమిని మానవజాతిని దేవుడు జలప్రళయం ద్వారా లయం చేయడానికి పూనుకున్నప్పుడు నోవహు దేవుని దృష్టిలో కృప పొందిన వాడయ్యాడు (ఆది 6:8). కాబట్టి దేవుడతనితో మాట్లాడాడు. జలప్రళయాన్ని గూర్చి ముందే అతనికి తెలియపరచి దేవుని ఉగ్రత నుండీ కాపాడబడే మార్గాన్ని గూర్చి కూడా అతనితో మాట్లాడి 'ఓడను' సిద్ధపరచుకొమ్మన్నాడు. ఏనాడు కనివిని ఎరుగని జలప్రళయాన్ని గూర్చి దేవుడు నోవహుతో మాట్లాడినప్పుడు అతడు దేవుని మాటను విశ్వసించాడు. దేవుని యందు కుటుంబ సమేతంగా భయభక్తులుంచి ఆయన ఆజ్ఞ ప్రకారం ఓడను సిద్ధం చేసి కుటుంబమంతటితో అందులో ప్రవేశించి రక్షింపబడ్డాడు. విశ్వాసం లేకుండా దేవునికిష్టుడైయ్యుండుట అసాధ్యం (హెబ్రీ 11:6-7).

అందరికంటే ముందు హేబేలు రాబోయే యేసుక్రీస్తు బల్యర్పణ యందు విశ్వాసముంచి అందుకు సాదృశ్యమైన గొర్రెపిల్ల బల్యర్పణను దేవుని కర్పించి దేవునికిష్టమైన శ్రేష్టబలి అర్పించినట్లు సాక్ష్యం పొందాడు. అతడు చంపబడ్డ తర్వాత కూడా అతని రక్తం దేవునితో మాట్లాడ్తూ మొరపెడ్తూవచ్చింది (ఆది 4:10).

అబ్రాహామును కూడా దేవుని దర్శించినట్లు (ఆది 18:1) దేవుని వాక్యంలో మనం చూస్తాం. ఒక స్నేహితునితో మాట్లాడినట్లు అబ్రహాముతో దేవుడు మాట్లాడాడు. అలాగే మండుచున్న మండుచున్న పొదలో నుండీ దేవుడు మోషేతో మాట్లాడి నడిపించాడు. తన కళ్లకు (బాహ్య నేత్రాలకు) కనిపించకుండా తనతో నిత్యం మాట్లాడ్తున్న దేవుని చూడాలనే కోర్కె మోషేలో ప్రబలిపోయింది. దేవుని వెనుక పార్శ్యాన్ని మాత్రం బండ సందులో దాగుకొని మోషే చూశాడు (నిర్గమ 33:17-23). దేవుని పేరును కూడా అంతకుముందే మోషే అడిగి ప్రశ్నించి తెలుసుకున్నాడు (నిర్గమ 3:13-14). దేవుడు అంత సన్నిహితంగా మోషేతో వ్యవహరించాడు.

ఇక దేవుని హృదయానుసారియైన దావీదు సంగతి సరేసరి. ఎంతో స్వతంత్రించుకొని దేవుని కృపను అనుభవించాడు దావీదు. అతని కీర్తనలన్ని దేవునితో ఆయనకు గల చెలిమికి, అనుభవానికి ప్రతిఫలాలే! హల్లెలూయా. ఇలా ఆయా కాలాల్లో తన భక్తులతో సన్నిహితంగా మెలిగిన దేవుడు సాక్షాత్ మానవాళిలోనే వొక అంతర్భాగంగా 'మనుష్యకుమారునిగా' ఉదయించే కాలం ఆసన్నమైంది.

కోటానుకోట్ల సూర్య తేజస్సుతో మానవుడు సమీపింపలేని మహిమతో వెలిగే దహించే అగ్ని వంటి దేవుడు ఒక సామాన్య మానవునిగా యేసుక్రీస్తు రూపంలో జన్మించాడు. వారు ఆయన గడ్డాన్నిపట్టి పెరికి, ముఖంపై ఉమ్మివేసి. తలపై బట్ట కప్పి తల మీద, వీపు మీద పిడిగుద్దులు కురిపించే స్థితికి, కాళ్ళతో తన్నడానికి, సిలువ కొయ్యపై కాలుచేతులు లాగి చీలలతో బంధించడానికి, ఆయన తలలో ముండ్ల కిరీటాన్ని లోతుగా దిగగొట్టే వీలుగా తన మహిమ రూపాన్ని వీడి దాసునిగా, రిక్తునిగా, సామాన్య మానవునిగా, దరిద్రునిగా ఈలోకంలో జన్మించాడు. హల్లెలూయా! లోక పాపాన్ని మోసే దేవుని గొర్రెపిల్లగా ఈలోకానికి వచ్చాడు. దైవ కుమారుడు మనుష్యకుమారుడయ్యాడు.

మరి ఆ క్రీస్తు ప్రభుని నీ హృదయంలోనికి చేర్చుకున్నావా? ప్రభుని నమ్మి బాప్తిస్మం పొందావా? పరిశుద్ధాత్మతో నింపబడ్డావా?

ఆయన తన పరిశుద్ధాత్మ ద్వారా నీలోనికి వచ్చి నీలో నిత్యం నివసిస్తాడు. (యోహాను 14:16-17) ఆ ఆదరణకర్త నిన్నెన్నడూ విడువడు, ఎడబాయడు.

## దేవుడు మనకు తోడైయ్యుండి 'ఏం చేస్తాడు'?

క్రీస్తు తన ఆత్మ ద్వారా నీలోనికి వచ్చి నివసించడం ప్రారంభించిన తర్వాత ఏం చేస్తాడు?

**1) ఆయన నీకు బోధిస్తాడు - తన్ను తానింకా నీకు ప్రత్యక్ష పరచుకుంటాడు:** లూకా 24వ అధ్యాయంలో ఎమ్మాకు వెళ్తున్న ఇద్దరు శిష్యులను చూస్తాం. వారి ఆలోచనలు, వూహలు, తలంపులు, మాటలు, పలుకులు, సంభాషణ అన్నీ క్రీస్తు ప్రభుని గూర్చే ! అందుకే ప్రభువే వచ్చి వారి జీవితయాత్ర వారితో నడవడం ప్రారంభించాడు (మలాకి 3:16). ఆయన వారితో నడుస్తూ వారికి తనను గూర్చిన లేఖన సత్యాలను వివరించడం ప్రారంభించాడు. వారి గుండెలు మండసాగాయ్. రొట్టె విరిచినపుడు వారి అంతర్నేత్రాలు తెరువబడి ఆయనను గుర్తు పట్టారు. అలాగే ప్రభువు నీ మనోనేత్రాన్ని వెలిగించి ఆత్మీయ నయనాలను తెరచి నీకు తన్ను తాను లోతైన రీతిలో ప్రత్యక్షపరచుకుంటాడు (యోహాను 16:13, యోహాను 14:16-17, 21-26).

**2) నిన్ను స్థిరపరచి బలపరుస్తాడు:** హోషేయ 14:4వ వచనం నుండీ చూస్తాం. వారు విశ్వాస ఘాతకులు కాకుండా చేస్తానని ప్రభువు సెలవిస్తున్నాడు. చాలామంది యవ్వనస్తులు తిరిగీ తాము పడిపోతామేమో అనే భయంతో క్రీస్తు నంగీకరించి బాప్తీస్మం తీసుకోరు. కానీ 2 థెస్స 3:3లో ప్రభుని వాగ్దానం గ్రహించండి. "అయితే ప్రభువు నమ్మదగినవాడు ఆయన మిమ్మును స్థిరపరచి దుష్టత్వం (దుష్టుని) నుండి కాపాడును"(పేతురు 5:10).

"నూతన హృదయమును మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగచేసెదను. రాతి గుండె మీలో నుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీ యందుంచి నాకట్టడలననుసరించు వానిగాను, నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను" (యెహెజ్కేలు 36:26-27). యేసు నెరుగనని ముమ్మారు బొంకిన పేతురు ఆత్మ పూర్ణుడైన తర్వాత కొన్ని వేల మంది ముందు నిలబడి పెంతెకోస్తు దినాన ధైర్యంగా సువార్త ప్రకటించి ఒక్క సందేశంతో 3 వేల ఆత్మలు ప్రభునికై గెల్చుకున్నాడు.

**3) చెట్టుకు మంచు తోడై యుండునట్లు తోడై యుండి అభివృద్ధి కలుగజేస్తాడు:** (హోషేయ 14:5-8) చెట్టునకు మంచుతోడై యుండునట్లు తోడై యుండి మనకు ప్రభువు అభివృద్ధి కలుగజేస్తాడు. యేసుప్రభువు రూపులోనికి మనలను రూపాంతర మొందింపజేస్తారు. దేవుడు మనతో వుంటే నిరంతరం మనం అభివృద్ధి చెందుతూనే వుంటాం. ఓబేదెదోము ఇంటిలో దేవుని మందసం మూడు నెలలు వున్నంత పర్యంతం అతనిని, అతని ఇంటి వారిని, అతనికి కలిగిన సమస్తాన్ని దేవుడు విస్తారంగా అభివృద్ధి పొందింపజేశాడు (I దిన 13:13-14).

**4) నిన్ను హెచ్చిస్తాడు, దేవుడు నీకు తోడైయుండి అందరిలో నిన్ను అధికంగా ఘనపరుస్తాడు:** దేవుడు యెహోషువాకిచ్చిన వాగ్దానాన్ని గమనించండి. "నీవు బ్రతుకు దినములన్నిటను ఏ మనుష్యుడును నీ యెదుట

నిలువలేక యుండును. నేను మోషేకు తోడై యుండినట్లు నీకును తోడై యుండెదను. నిన్ను విడువను, ఎడబాయను... నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము. దిగులుపడకుము. జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడై యుండును (యెహో 1:5,9) "నేడు వారి కన్నుల యెదుట నిన్ను గొప్ప చేయమొదలు పెట్టెదను" (యెహో 3:7).

దేవుడు దానియేలు, షద్రక్, మెషక్, అబెద్నగోలకు, తోడై విదేశములలో వారిని పదియంతలు శ్రేష్టులుగా చేసినట్లు చూస్తున్నాం(దాని 1:20). ప్రియపాఠకా! నీవు ఒక వేళ విద్యార్థివైతే దేవుని తోడును బట్టి అందరిలో నీవు అగ్రగామిగా నిలువగలవు. నీవు ఏ రంగంలో వున్నా ఆయన నిన్ను తన మహిమకై హెచ్చిస్తాడు. తూర్పు పడమటల నుండి హెచ్చు కలుగదు కాని యెహోవా వలననే హెచ్చు కలుగుతుంది. (కీర్త 75:6,7) గొఱ్ఱెల కాపరిగా వున్న దావీదును చక్రవర్తిగా హెచ్చించినవాడు దేవుడే. తన్నుతాను తగ్గించుకొను వారిని దేవుడు తప్పక హెచ్చిస్తాడు (యాకోబు 4:10).

**5) నిన్ను శ్రమలు, శోధనలలో సంరక్షించి కాపాడ్తాడు:** దానియేలు సింహాల బోనులో త్రోయబడ్డాడు. దేవుడతనిని సంరక్షించాడు. షద్రక్, మెషక్, అబెద్నగోలు దేవునికి సాక్షులుగా ధృడంగా నిలువబడినందునుబట్టి మండుచున్న వేడిమిగల అగ్నిగుండములో పడద్రోయబడ్డారు. అయితే ప్రభువు వారికంటే ముందుగా అగ్నిలోకి దూకి అగ్ని వరికి ఏ మాత్రం హానిచేయకుండ కాపాడాడు. ఇశ్రాయేలీయులను వెంటాడి తరుముచున్న ఫరో సైన్యరథచక్రాలు దేవుడు ఊడిపడేలా చేసినప్పుడు ఐగుప్తీయులు "ఇశ్రాయేలీయుల దేవుడు వారి తరపున యుద్ధం చేస్తున్నాడు కాబట్టి మనం వారిని జయించలేమనే సత్యాన్ని గ్రహించారు. అవును! యుద్ధం యెహోవాదే"(నిర్గమ 14:25). దేవుడు మనకు తోడై యుండి మన యుద్ధాలను జరిగించి మన శత్రువులను దునుమాడ్తాడు. ఒక దీన సహోదరి నా దగ్గరికి పదే పదే వచ్చి తనపై అధికారి తనెంతో పీడిస్తున్నాడని, తనకే దిక్కు లేకుండ వుందని వాపోయినప్పుడు మేమెంతో భారంతో ప్రార్థించాము. ఆమె అతని బారి నుండి తప్పించుకోవడానికి కొన్ని నెలలు సెలవు పెట్టింది. సెలవు పూర్తికాగానే భయపడుతు తిరిగి డ్యూటీలో జాయిన్ కావడానికి వెళ్లి ఒక రెండు రోజులు ముందుగానే ఆ అధికారి అకస్మాత్తుగా మరణించడన్న విషయం తెలుసుకొని ఆశ్చర్యపోయింది. షద్రక్, మెషక్, అబెద్నగోలను నిప్పుల లోనికి త్రోసినవారు ఆ వేడిసెగ దెబ్బకు మాడి మసై పోయారు కాని వారికేమి సంభవించలేదు.

యూదులకు హాని తలపెట్టిన హామాను తానే ఆ ఉరి కొయ్యపై హతమయ్యాడు. కాని యూదు జాతికి కీడు సంభవించలేదు. సింహాలబోనులో పడిన దానియేలును ఆకలిగొన్న సింహాలు ఏమి చేయలేదు గాని అతని విరోధులను మాత్రం పొడిచేసి మరీ తిన్నాయ్.

**6) దేవుడు మనలను పోషిస్తాడు:** అరణ్యంలోని ఇశ్రాయేలీయులకు అనేకసార్లు దేవుడు తన మహిమను చూపాడు. పరలోకం నుండి మన్నాను కురిపించి, బండ నుండి నీటిని ఉబుక చేసి వారిని పోషిస్తు, నడిపిస్తూ వచ్చాడు. అలాగే ప్రభువు నీతో వుంటే నీకే మేలు కొదువయై యుండదు. అయనే నీ కాపరిగా వుంటాడు. సింహపు పిల్లలు లేమిగలవై ఆకలి గొంటాయి. గాని నా యందు భయభక్తులుంచువారికి ఏ మేలును కొదువయై యుండదని ప్రభువు సెలవిచ్చారు (కీర్తన 34:10).

**7) దేవుడు తన మార్గంలో మనలను నడిపిస్తాడు:** ఆనాటి ఇశ్రాయేలీయులను దేవుడు వాగ్దత్త దేశములోనికి నడిపించిన రీతిగా మనలను కూడా మన విశ్వాస యాత్రలో మన చేయిపట్టుకొని పరలోకంలోనికి నడిపిస్తాడు. దేవుడు వారిని పగలు మేఘ స్తంభంలో, రాత్రి అగ్ని స్థంభంలో వుంచి నడిపించిన రీతిగా దేవుడు నీ ఆత్మలో వుండి నీ అంతః స్వరం ద్వారా మాట్లాడ్తూ తన చిత్తంలోనికి నిన్ను నడిపిస్తాడు.

**8) నిన్ను వాడుకొని అనేక ఆత్మలను నీ ద్వారా తన యొద్దకు ఆకర్షించుకుంటాడు:** భయంకర కామ దాహంలో వున్న సమరయస్త్రీని దర్శించి ఆమె జీవితాన్ని మార్చడం ద్వారా ప్రభువు ఆమెను తననోటి బూరగా చేసుకొని ఆమె సాక్ష్యం ద్వారా సమరయ గ్రామమంతటిని తన పాదాల దగ్గర ప్రభువు ఆకర్షించుకున్నాడు. చనిపోయి తిరిగి లేచిన

లాజరు ప్రభువుతో వున్నాడు. లాజరు ఆ సందర్భంలో ఒక ప్రసంగం చేయలేదు. ఒక చిన్న సాక్ష్యమివ్వలేదు. ఒక పాట కూడా పాడలేదు గాని అతడు యేసుతో సజీవముగా వుండడాన్ని చూసిన అనేకులు అతనిని బట్టి తమ వారిని విడిచి యేసును వెంబడించడానికి పూనుకున్నారు (యోహాను 12:9-10). ''మరియు యాజకులుగాను, లేవీయులుగాను వుండుటకై నేను వారిలో కొందరికి ఏర్పరచుకొందును... మీ స్వదేశీయులను యెహోవాకు వారు నైవేద్యముగా తీసుకొని వచ్చుదురని యెహోవా సెలవిచ్చుచున్నారు (యెషయా 66:21,20).

**9) నీ ద్వారా అనేక అద్భుతాలు జరిగించి నిన్ను, నీ కుటుంబాన్ని ఆశీర్వదిస్తాడు** : నిన్ను స్వస్థపరచు యెహోను నేనే అని ప్రభువు సెలవిచ్చాడు. ఆయనలో మనమున్నప్పుడు ఆయన ఆరోగ్యం మనలోనికి ప్రసరిస్తుంది. **"అయితే నా నామమందు భయభక్తులు గలవారగు మీకు నీతి సూర్యుడు ఉదయించును. అతని రెక్కలు ఆరోగ్యం కలుగజేయును. గనుక మీరు బయలుదేరి క్రొవ్విన దూడలు గంతులు వేయునట్లు గంతులు వేయుదురు" (మలాకి 4:2).**

**"ఒకనితల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్మును ఆదరించెదను (యెషయా 66:13).** ఈ రీతిగా దేవుని సన్నిధిలో మనం ఆదరించబడ్తాం. మన బిడ్డలు కూడ ఆశీర్వదింపబడ్తారు. **"నీతిమంతుల పిల్లలు భిక్షమెత్తుట ఎన్నడు నేను చూడలేదని దావీదు భక్తుడు సెలవిస్తున్నాడు" (కీర్తన 37:25).**

మరి ముఖ్యంగా దేవుడు తన విశ్రాంతిని మనకు దయజేస్తాడు. మన భారాన్నంతటిని తొలగిస్తాడు. **"ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును" (మత్తయి 11:28).**

**"పల్లమునకు దిగు పశువులు విశ్రాంతి నొందునట్లు యెహోవా ఆత్మ వారికి విశ్రాంతి కలుగజేసెను" (యెషయా 63:14). నీవు దేవుడు నీకు సిద్ధపరచిన విశ్రాంతిలోనికి ప్రవేశిస్తావ్ (హెబ్రీ 3:18).**

**10) నిన్నొక ఆశీర్వాదకారకునిగా చేసి నీ ద్వారా తనను తాను మహిమపరచుకొంటాడు:** నిత్యము ఆశీర్వాద కారకునిగా వుండునట్లు నీవతని నియమించివున్నావు. నీ సన్నిధిని సంతోషముతో అతని ఉల్లసింపజేసి యున్నావు. దేవుడు మనలను తన మహిమ నిమిత్తం సృజించాడు (యెష 43:7). మనం ఆయన నామంలో యితరులకు ఆశీర్వాదకారణంగా వున్నందునుబట్టి దేవుడు మహిమ పరచబడ్తాడు. యోసేపు పోతీఫరు ఇంటిలో వున్నప్పుడు దేవుడు తన బిడ్డయైన యోసేపును బట్టి పోతీఫరును, అతని కుటుంబాన్ని ఎంతగానో దీవించాడు. దేవుడు నిన్నుబట్టి నీ సంస్థను, నీ సంఘాన్ని, నీ దేశాన్ని దీవిస్తాడు. అన్ని ఆశీర్వాదాలకు మూలమైన ప్రభువు నీలో వున్నందును బట్టి నీవు దీవించబడడమే కాక నీవే అందరికొక ఆశీర్వాదంగా మారిపోతావ్ (ఆది 39:1-5).

## నిన్ను విడువను ఎడబాయను

**"నిన్ను ఏ మాత్రమును విడువను. నిన్ను ఎన్నడును ఎడబాయను అని ప్రభువు సెలవిస్తున్నాడు" (హెబ్రీ 13:5)** నీ బంధుమిత్రులు, భార్యభర్తలు, బిడ్డలు ఆప్తులు ఒకవేళ నిన్ను అర్థాంతరంగా విడిచిపెట్టి నట్టేట ముంచేస్తారేమో! ప్రభువు మనలను ఎన్నడు విడువడు, ఎడబాయడు, ఆదరణకర్తయైన పరిశుద్ధాత్మ దేవుడు ఎల్లప్పుడు మనలోనే వుండి నడిపిస్తాడు.

ఒక వ్యక్తి తన దర్శనంలో ఎప్పుడు ఇద్దరు మనుష్యుల కాలిగుర్తులు చూస్తూ వుండేవాడట. మనిద్దరం కలిసి నడుస్తున్నాం కదా! అవి మనిద్దరి కాలి గుర్తులు అని ప్రభువు సెలవిచ్చాడట. అయితే అతనికి మూడు నెలల తీవ్రమైన కష్టం సంభవించినప్పుడు ఆ మూడు నెలలు అతనికి ఒక మనిషి కాలి గుర్తులే కనిపించేవట. నా కష్టకాలంలో ప్రభువు నన్ను వదలి పోయాడు గదా అని అనుకొని దేవునిపై కినుకవహించాడు. కష్టకాలం తీరిపోయిన తర్వాత తరిగి ఇద్దరు మనుష్యుల కాలిగుర్తులు కనపడసాగాయట. అందుకా విశ్వాసి "ప్రభువా! నా కష్టకాలంలో నీవు నన్ను వదలి పోయావు గదా!" అని బాధతో ప్రశ్నించాడట. అందుకు ప్రభువు నీ కష్టకాలంలో నీవు చూసిన ఒకే మనిషి కాలి గుర్తులు నావే అవి నీవి కాదు అన్నాడట. మరి నా కలి గుర్తులు ఏమయ్యాయని ఆ విశ్వాసి అడిగాడట "నీ కష్టకాలమంతా నీవు నడువలేదు. నేను నిన్ను ఎత్తుకొని మోసాను" అని ప్రభువు సెలవిచ్చాడు. హల్లెలూయా!

-----

# సత్యసాక్ష్యాలు

**"...మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనుడి. అప్పుడు మీరు స్థిరపరచబడుదురు. ఆయన ప్రవక్తలను నమ్ముకొనుడి అప్పుడు మీరు కృతార్థులగుదురు"--దిన.20:20.**

## 1. ఉద్యోగ దీవెన

మీ ప్రార్థనల వలన నాకుమారునికి ఆశ్చర్యకరంగా ముంబైలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం వచ్చింది. వారి తండ్రి రక్షణ నిమిత్తం ప్రార్థించమనవి. **----శ్రీమతి.పద్మచౌదరి, గుంటూరు.**

## 2.పోయిన బంగారు గొలుసు దొరికింది

నా బంగారు గొలుసు పోయిందని ఎంతో కంగారుతో ఎక్కడైనా పెట్టి మరచిపోయానా అని యిల్లంతా వెతికి చూసాను. కానీ ఏమాత్రం దొరకలేదు. వెంటనే నేను శాంతవర్ధన్ అంకుల్‌గారికి ఫోన్ చేసి ఇలా నా బంగారు గొలుసు పోయిందని దయతో నా గొలుసు నాకు దొరుకునట్లు ప్రార్థించమని కోరాను. అంకుల్ నాగురించి ప్రార్థించి నీవేం భయపడవద్దు, కంగారుపడొద్దు. నీగొలుసు నీకు తప్పక దొరుకుతుందని చెప్పారు. అలాగే నా గొలుసు దొరికింది. నాబంగారు గొలుసు దొరకాలని ప్రార్థించిన శాంతవర్ధన్ అంకుల్‌గారికి నాహృదయపూర్వక వందనాలు. దేవుని నామానికే సమస్త మహిమా,ఘనతా కలుగునుగాక. **----శ్రీమతి.బాలస్లీవమ్మ,గుంటూరు.**

## 3.కుమార్తె కలిగింది

నాకు కుమార్తె కలగాలని శాంతవర్ధన్ అయ్యగారిచే ప్రార్థన చేయించుకున్నాను. అంతేకాకుండా నాకు సుఖప్రసవం కూడా జరగాలని ప్రార్థన చేయించుకున్నాను. శాంతవర్ధన్ అయ్యగారి శక్తివంతమైన ప్రార్థనల వలన నా గర్భంపైన కత్తి పడకుండా దేవుడు నాకు సుఖప్రసవాన్ని దయచేశాడు. అంతేగాక శాంతవర్ధన్ అయ్యగారు చెప్పినట్లు దేవుడు నాకు చక్కని కుమార్తెనిచ్చాడు. దేవునికే మహిమ కలుగును గాక! నా నిమిత్తం ప్రార్థించిన శాంతవర్ధన్ అయ్యగారికి నా వందనాలు. **---శ్రీమతి.ప్రతిభ,చెన్నై.**

## 4. అద్భుత స్వస్థత మరియు విజయం

గౌరవనీయులైన శాంతవర్ధన్ అయ్యగారికి నమస్కరించి వ్రాయుట,
అయ్య! నా పేరు ప్రతిమా ప్రియాంక. నేను బి.టెక్ చదువుచున్నాను. నా జీవితంలో ఏ కష్టమొచ్చినా వెంటనే నాకు గుర్తుకొచ్చేది శాంతవర్ధన్ అయ్యగారే. వెంటనే శాంతవర్ధన్ అయ్యగారికి ఫోన్‌చేసేదాన్ని, మీరు నాకొరకు ప్రార్థించేవారు. దాంతో నా సమస్య తీరినట్లవుతోంది. నాయొక్క బి.టెక్. పరీక్షల నిమిత్తం మీతో ప్రతి రోజు ప్రార్థన చేయించుకొనేదాన్ని. అంతేగాక అదే టైంలో నేను తీవ్రంగా జబ్బు పడ్డాను. నాకు విపరీతమైన రక్తస్రావం అయ్యి అసలు చదువుతానా, లేదా?, పరీక్షలు, వ్రాస్తానా లేదా? అనే సందిగ్ధంలో వున్న నేను వెంటనే శాంతవర్ధన్ అయ్యగారికి ఫోన్ చేసి నాయొక్క అనారోగ్యం గురించి, నాయొక్క పరీక్షల గురించి ప్రార్థించమని కోరాను. వెంటనే అయ్యగారు ఎంతో స్పందించి నా ఆరోగ్యం నిమిత్తం తక్షణ స్వస్థత నిమిత్తం, పరీక్షల గురించి ప్రార్థించారు. నేను ఉదయం, సాయంత్రం తప్పక ఫోన్ చేసి ప్రార్థన చేయించుకునేదాన్ని. అయ్యగారి ప్రార్థనల వలన మూడు దినాలోనే నా యొక్క రక్తస్రావం కట్టింది. అంతేకాదు నాయొక్క పరీక్షలు కూడా చక్కగా వ్రాయగలిగాను. ఈ నాయొక్క సాక్ష్యాన్ని లెటర్ ద్వారా తెలుపుదాం అనుకొంటుండగా నా యొక్క పరీక్ష ఫలితాలు కూడా వచ్చేశాయ్. దేవుడు నాకు ఫస్ట్ క్లాస్ లో విజయం దయచేశాడు. నా నిమిత్తం ప్రార్థించిన శాంతవర్ధన్ అయ్యగారికి నా హృదయపూర్వక వందనాలు. నాపట్ల ఇంత గొప్ప అద్భుత కార్యం చేసిన దేవదేవునికి మహిమ కలుగునుగాక! **----కుమారి.ప్రతిమా ప్రియాంక, మెదక్.**

## 5. మరణం తప్పించిన ప్రభువు

శాంతవర్ధన్ అంకుల్‌గారికి నా వందనాములు.
నా పేరు దెబోరా. మాది కరీంనగర్. నా భర్త ఎజ్రాగారు ఇంటికి రాక 2 రోజులైంది. ఎంతో వేదనతో, కంగారుతో మీకు ఫోన్ చేసి ప్రార్థన చేయించుకున్నాను. మీరు ప్రార్థించి ఆయన బ్రతికే వున్నాడు. ఇంటికి వస్తాడు మీరేం భయపడకండి. అని ఫోన్‌లోనే ధైర్యం చెప్పారు. అలాగే మీ యొక్క బలమైన ప్రార్థన ద్వారా నా భర్త తిరిగి వచ్చాడు. దేవునికే

మహిమ కలుగునుగాక! అలాగే నేను మన **అద్భుత ఘడియ** మాస పత్రిక క్రమంగా చదువుతున్నాను. ఒకరోజు రాత్రి 9గం॥లకు ఛాతిలో నొప్పి వచ్చింది. ఏంచేయాలో తోచలేదు. వెంటనే మన **అద్భుత ఘడియ** మాసపత్రికను ఛాతి మీద పెట్టి పండుకున్నాను. అంతే తెల్లవారే సరికే నాకు ఆ నొప్పి మాయమైపోయింది. దేవునికే వందనాలు. అంతకంటే అద్భుతమేమంటే అరుణకు తేలు కుట్టి ఎంతో నొప్పితో ఏమైతుందోననే భయంతో మరలా అదే మన **అద్భుత ఘడియ** మాస పత్రికను తేలు కుట్టిన చోట పెట్టి విశ్వాసంతో ప్రార్థన చేసుకున్నాం. అద్భుతంగా స్వస్థత కలిగింది. ఎటువంటి కీడు కలగలేదు. మాయెడల ఇంతగొప్ప కార్యాలు చేస్తున్న దేవ దేవునికి మహిమా,ఘనతా కలుగును గాక! మా నిమిత్తం ప్రార్థించిన శాంతవర్ధన్ అంకుల్‌గారికి నా హృదయపూర్వక వందనాలు.

**-----శ్రీమతి.దెబోరా,కరీంనగర్.**

## 6. ప్రథమస్థానం వచ్చింది

దైవజనులు శాంతవర్ధన్ గారికి నా హృదయపూర్వక వందనాలు. నేను 10వ తరగతి పరీక్షలు వ్రాసే ముందు నన్ను మా తల్లి శాంతవర్ధన్ అయ్యగారి వద్దకు తీసుకొని వచ్చి ప్రార్థన చేయించింది. అయ్యగారు నన్ను చూసి ఏం కావాలి? అని అడిగారు. నేను, పరీక్షల్లో ప్రథమ స్థానం కావాలి అని చెప్పాను. వెంటనే అయ్యగారు ప్రార్థన చేసి 'ప్రథమ స్థానం నీకే పో' అని అన్నారు. అయ్యగారు అన్నట్లుగానే 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 552 మార్కులతో దేవుడు నన్ను మా స్కూల్లోనే ప్రథమంగా నిలబెట్టాడు.నాకు స్కూల్ ఫస్ట్ లభించింది. నా నిమిత్తం ప్రార్థించిన శాంతవర్ధన్ అయ్యగారికి నా హృదయపూర్వక వందనాలు. నాకు మంచి మార్కులను యిచ్చిన దేవునికే మహిమ కలుగునుగాక!

**-----శ్రీ.నన్నిబాబు, అంగలకుదురు.**

## 7. నా జీవితమే మారిపోయింది

నేను చనిపోయే స్థితిలో శాంతవర్ధన్ అంకుల్ గారు నిర్వహించే ఆల్‌నైట్‌ప్రెయర్స్‌కి రావడం మొదలు పెట్టాను. అంతేగాక మా యొక్క సర్వస్వం కోల్పోయాము. కానీ శాంతవర్ధన్ అంకుల్‌గారి అద్భుతమైన, బలమైన ప్రార్థనల వలన నా జీవితం మారిపోయింది. అంతేగాక దేవుడు మాకు మంచి, సొంత కారును కూడా యిచ్చాడు. ఇదంతా శాంతవర్ధన్ అంకుల్ గారి అద్భుతమైన ప్రార్థనలే కారణం.

అలాగే యిన్ని అద్భుతాలు జరుగుతున్నందున మాయింటి క్రిందపోర్షన్‌లో వున్న వారి యొక్క పిల్లల్లో ఇద్దరు పుట్టినప్పటినుండి మాట్లాడలేరు, వినలేరు(చెవుడు,మూగ)అస్సలు మాట లేదు, వినబడదు. వారిని శాంతవర్ధన్ అంకుల్ గారు నిర్వహించే ఆల్‌నైట్ ప్రెయర్ గురించి చెప్పి వారిని గుంటూరుకు తీసుకొని వచ్చాను. అద్భుతంగా వారు శాంతవర్ధన్ అంకుల్‌గారి బలమైన ప్రార్థన ద్వారా వినికిడి శక్తిని పొందుకొని చిన్న, చిన్నగా మాట్లాడగలిగారు. దేవునికే మహిమ కలుగునుగాక! మా నిమిత్తం ప్రార్థించిన శాంతవర్ధన్ అంకుల్ గారికి నా హృదయపూర్వక వందనాలు.

**-----శ్రీమతి.రజనిశ్రీనివాసరావు,హైదరాబాదు.**

## 8. మారడు అనుకున్నా నా భర్త మారాడు

మేము అన్యులం. నేను గుంటూరుకు శాంతవర్ధన్ అయ్యగారు నిర్వహించే ఆల్‌నైట్ ప్రెయర్స్‌కి వస్తుంటాను.ఈ నెల నేను ఇక్కడికి అనగా గుంటూరుకు శాంతవర్ధన్ అయ్య దగ్గరకి ఆల్‌నైట్ ప్రెయర్‌కి వస్తానని అనుకోలేదు. కానీ దేవుడే నన్ను ఈ యొక్క ఆల్‌నైట్ ప్రెయర్‌కి తీసుకొనివచ్చాడు. మాయొక్క చిన్నమ్మ కొడుకు చనిపోయాడు ఈ రోజుకి 10వరోజు. దాంతో నేను అక్కడే వున్నాను. అనుకోకుండా దేవుడు నన్ను అక్కడి నుండి హైదరాబాదు రైల్వే స్టేషన్‌కు తీసుకొని వచ్చి, టికెట్‌కొరకు ఎదురుచూస్తున్న నేను, నాకు ఎవరో తెలియని వ్యక్తులు వచ్చి నాకు టికెట్ తీసిచ్చి, ట్రైన్ ఎక్కించి వెళ్లారు. ఎంత అద్భుతం. నేను వచ్చిన ప్రతీసారి నాభర్త మార్పుకోసం ప్రార్థించమని, ఇద్దరం కలిసి ప్రార్థించుకొనేట్లు చేయమని కోరేదాన్ని. లాస్ట్ టైం వచ్చినప్పుడు అయ్యని అడిగాను అయ్యా! ఇంకా ఎన్ని సార్లు రావాలి, నాభర్తలో మార్పులేదు అని వేదనగా పలికాను. శాంతవర్ధన్ అయ్య ప్రార్థించి ధైర్యపరచి నీ భర్త మారతాడులే అని అన్నారు. ఈరోజున ఆ సాక్ష్యానికే నన్ను యిక్కడికి నడిపించాడు. అద్భుతంగా గత మూడు వారాల నుండి నా భర్త నేను ఎప్పుడు లేచి ప్రార్థిస్తే తను కూడా అప్పుడు లేవడం నాతో కలిసి ప్రార్థనలో కూర్చోవడం, ప్రార్థించడం మొదలుపెట్టాడు. దేవునికే మహిమ కలుగును గాక! అంతేగాక నాకుమారునికి మంచి ఉద్యోగం కూడా వచ్చింది. అలాగే నాకుమార్తె డాక్టర్ కోర్సు చివరి సంవత్సరం చదువుతోంది. నేను ఒక్క రూపాయికూడా యింతవరకు కట్టలేదు.

అందరూ మీరు ఎంతకట్టారు? అని అడుగుతుంటారు. దేవునికృపను బట్టి, శాంతవర్ధన్ అయ్య ప్రార్ధనల ద్వారా మా జీవితంలో ఎన్నో మేలులు పొందుకున్నాము. దేవునికే మహిమ కలుగును గాక! మా నిమిత్తం ప్రార్ధించిన శాంతవర్ధన్ అయ్యకు నా హృదయపూర్వక వందనాలు. **---శ్రీమతి.నుగుణలింగారెడ్డి,హైదరాబాదు.**

## 9. దైవజనుని వాక్కు నెరవేరింది, నా డబ్బు దొరికింది

నేను 1600రూపాయలను కవర్‌లో పెట్టి ఎక్కడ పెట్టానో అసలు గుర్తులేదు. ఇల్లంతా ఎంత వెదకినా దొరకలేదు. ఎంతో బాధతో శాంతవర్ధన్ అయ్యగారికి ఫోన్ చేసి చెప్పాము. అయ్యగారు ప్రార్ధించి దేవుడు తప్పకుండా మీ డబ్బును **42** నిమిషాల్లో దొరుకుతుందని చెప్పి ధైర్యపరచారు. అలాగే ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బు పోయిందని దిగులుతో శాంతవర్ధన్ అయ్యగారి మాట మీద నమ్మకముంచి మరలా యిలంతా వెతికినాము. చివరికి ఆ కవర్ దొరికింది. దేవునికే మహిమ కలుగునుగాక. మా నిమిత్తం ప్రార్ధించిన శాంతవర్ధన్ అయ్యగారికి నా హృదయపూర్వక వందనాలు. నేను అ డబ్బు దొరికితే శాంతవర్ధన్ అయ్యగారికే యివ్వాలని అనుకున్నాను. అలాగే ఆ డబ్బును శాంతవర్ధన్ అయ్యగారికి కానుకగా యిస్తున్నాను. **---శ్రీమతి.బాలమ్మ,తురిమెళ్ళ.**

## ౧౦. ఉద్యోగ దీవెన

నేను 6 నెలల నుండి శాంతవర్ధన్ అయ్యగారు నిర్వహించే ఆల్‌నైట్ ప్రెయర్స్‌కి వస్తున్నాను. దేవుడు నా జీవితంలో ఎన్నో అద్భుతాలు చేశాడు. నేను ఆల్‌నైట్ ప్రేయర్స్‌కి రావడం ప్రారంభించిన మొదటి నెలలోనే నా వివాహం ఘనంగా దేవుని మహిమార్ధం జరిగింది. అటు తర్వాత దేవుడు నాకు L.I.C లో 11 వేల రూపాయల జీతంతో మంచి ఉద్యోగమిచ్చాడు. దేవునికే మహిమ కలుగును గాక. నా నిమిత్తం అనునిత్యం ప్రార్ధిస్తున్న శాంతవర్ధన్ అంకుల్ గారికి నా హృదయపూర్వక వందనాలు. **-----శ్రీ.సుధాకర్, చింతలపూడి.**

# దైవిక మహిమశాల - ఆధ్యాత్మిక కేంద్రం

## ABODE OF GOD'S GLORY

**"యెహోవా నీ నివాస మందిరమును నీ తేజోమహిమ నిలుచు స్థలమును-నేను ప్రేమించుచున్నాను"-కీర్తన26:8.**

సర్వశక్తి గల దేవుడు తాను ఎంపికచేసుకున్నఎన్నిక లేని పాత్ర **దైవజనులు డా.M.S.శాంతవర్ధన్ గారికి** 2011 సంవత్సరం నిమిత్తం దర్శనమిచ్చి బయల్పరచిన మహిమశాల ఏర్పాటు నిమిత్తం ప్రార్ధించండి.సహాయపడండి.అపారమైన దైవాశీస్సులు పొందుకోండి!

**స్థలం:** విజయవాడ, గుంటూరు నగరముల మధ్య గల నంబూర్‌లో దాదాపు 2 ఎకరాల స్థలములో బహిరంగ సభాస్థలి **(openair meeting place)**

**మూల్యం:** **ప్రాజెక్ట్ మొత్తం విలువ 4 కోట్ల రూపాయలు.**

## అందులో మీరు కూడా ఒకరు కావచ్చు.

కనీసం పదివేల రూపాయల కానుక సమర్పించే వారి పేర్లు ఈ కేంద్రంలో లిఖితమవుతాయ్. భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని దర్శించే అశేష ప్రజానీకం ఆధ్యాత్మిక కేంద్ర స్థాపకుల కుటుంబాల నిమిత్తం వారి బిడ్డలు, బిడ్డల బిడ్డల నిమిత్తం ప్రార్ధించేలా ఆ పేర్లక్కడ వుంటాయ్. ఈ కేంద్రానికి ఎంతైనా కానుక పంపవచ్చును. పరిమితిలేదు.

మీ చెక్కులను,డ్రాఫ్టులను కేవలం **GOOD NEWS MESSENGERS** పేరు మీద తీసి రిజిస్టర్డ్ పోస్టులో క్రింది అడ్రస్‌కు పంపండి. **Dr.M.S.Santhavardhan,** **వివరాలకు ఫోన్లు:** 09848113886,

**Director, Good News Messengers,**
**EL-SHADDAI Church,**
**D.No.27-7-5**
**Kannavarithotha 4th Line,**
**Guntur-522004.**

**Online**లో మీ కానుకలు పంపేవారు తప్పని సరిగా ఆ సంగతి మాకు తెలియచేయండి. **Account Holder: GOOD NEWS MESSENGERS**
**Inline NO.:** 117801000003663,
**Bank: Indian overses Bank(IOB)**
**Branch:ChandramouliNagar,Guntur.**


మీ జీవితానికో అద్భుతం అవసరమా?
అలాగైతే గుంటూరు, కన్నావారితోట 4వ లైన్లోని ఎల్షద్దాయ్ చర్చిలో
ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు జరిగే
సంపూర్ణ రాత్రి ప్రార్థనారాధన లో
బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.
అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V. కార్యక్రమ సందేశకులు
(9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసు ప్రభుని కృపవలన సజీవులైన)
బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ గారు
దైవసందేశమిచ్చి ప్రతి వొక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.
బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్
Director, Good News Messengers
ప్రజలందరికీ ఆహ్వానం
గమనిక : గుంటూరు, ఎల్షద్దాయ్ చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన
ప్రతి మూడవ శనివారం సా॥ 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు విజయవాడ,
గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో (హోటల్ విలాస్పురి వెనుక) వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.
T.V. కార్యక్రమాలు
శుభవార్త T.V. ఛానెల్లో
ప్రతిసోమవారం ఉ॥ గం. 6-30 ని.ల నుండి 7 గంటల వరకు
తిరిగి బుధవారం అర్ధరాత్రి 12గంటలకు
ఆరాధన T.V. ఛానెల్లో
ప్రతిమంగళవారం ఉదయం గం. 6-30 ని.ల నుండి 7 గంటల వరకు
తిరిగి గురువారం సాయంత్రం 4 గంటలకు
రక్షణ T.V. ఛానెల్లో
ప్రతి శుక్రవారం రాత్రి గం. 8-00 ల నుండి 8-30 ని.ల వరకు
సువార్త వాణి T.V. ఛానెల్లో
ప్రతి శనివారం రాత్రి గం. 7-30 ని.ల నుండి 8-00 గంటల వరకు
అత్యవసర ప్రార్థనా అక్కరలకు ☎ : (0863) 2354536, సెల్ : 09848113886
E-mail : santhavardhan@yahoo.com
Website : www.goodnewsmessengers.org.in
FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY
ABUNDANT LIFE STUDIES, P.O.BOX-318, GUNTUR-522004 (CELL : 9959952838)
Website : www.abundantlifestudies.org.in
సమృద్ధి జీవం అధ్యయనాలు
(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)
ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.
అద్భుతఘడియ మాసపత్రిక
మీ ఇంటిల్లిపాదిని ఉజ్జీవింపచేసే ఈ మాసపత్రిక సంవత్సరచందా రూ. 200/-లు
నేడే ఈ అడ్రస్‌కు పంపండి M.షారోన్, ఎడిటర్, 222, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522004.
M.S. Vikranth Varthan
Director, A.L.S.
మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి.
జేకి డిజిటల్స్
1/2 సూర్యటవర్స్ (బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ - 520010
(ఫోన్ : 9849819094)
For Your
VIDEO & AUDIO
NEEDS VISIT
JAKIE DIGITALS,
VIJAYAWADA-520010
Dr. Jakie
Music Director

## మీరు GOOD NEWS MESSENGERS కు సహాయపడగలిగే మార్గాలు

1. ప్రతి నెల వొక్క అనాధ బిడ్డకు సహాయం చేయండి. (చిన్న పిల్లలకైతే 600రూ॥లు పెద్ద పిల్లలొక్కక్కరికి 1000రూ॥లు. మీరీ నెల అనాధ బిడ్డలను కూడా చేర్పించవచ్చును.
2. పదివేల రూ॥లు పంపి వొక టి.వి.కార్యక్రమాన్ని స్పాన్సర్ చేయవచ్చును. మీ ఫోటోలు కూడా పంపండి.
3. అద్భుతఘడియ టి.వి. క్లబ్‌లోచేరి నెల నెల క్రమంగా మీకానుకలు పంపి దైవాశీస్సులు పొందండి.
4. మీ బిడ్డలను పరిచర్యకై 2000రూ॥ల కానుకను పంపి అద్భుతఘడియ యువతా పథకం (young partners plan) లోచేర్పించండి. వారి పుట్టిన తేది వివరాలు మీ వివరాలలో సహా వారి పాస్‌పోర్ట్‌సైజు ఫోటోలు రెండింటిని మాకు పంపండి. ఈ కానుక 4 కంతులలో కూడా పంపవచ్చును.
5. విజయవాడ,నంబూర్ మధ్య తలపెట్టిన ఆధ్యాత్మిక కేంద్రం**'దైవిక మహిమశాల'(ABODE OF GOD'S GLORY)** స్థల కొనుగోలు నిర్మాణం నిమిత్తం మీ చెక్కులు,డ్రాఫ్టులు GOOD NEWS MESSENGERS పేరు మీద రిజిష్టర్డ్ పోస్టులో మాకు పంపండి. కనీసం 10వేల రూ॥లకానుక పంపిన వారి పేర్లు కేంద్రంలో నిక్షిప్తం చేయబడ్తాయ్. మీ కానుకలు ONLINE ద్వారా క్రింది బ్యాంక్ అకౌంట్‌లకు బదిలీ చేయవచ్చునుకానీ ఎంత మొత్తం దేని నిమిత్తం బ్యాంకులో వేసింది మాకు తప్పనిసరిగా మాకు తెలియచేయాలి. లేకుంటే యిక్కడ మాకు వివరాలు తెలియవు.

INDIAN OVERSERAS BANK (IOB)
chandhramouli nager branch-GUNTUR
Account NO.1**17801000003663**
Account Holder: GOOD NEWS MESSENGERS

మీపట్టణంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లేనట్లైతే
STATE BANK OF INDIA (నగరంపాలెం బ్రాంచ్, గుంటూర్)
Account NO. **10145262311**
Account Holder:M.S. SANTHAVARDHAN

**గమనిక:** చెక్కుల మీద కేవలం పేర్లు మాత్రమే వ్రాయండి. పేరుకు ముందు శ్రీ అని, రెవ రెండ్ అని, బిషప్ అని గానీ వ్రాయకండి.

మీ ప్రార్థనా అక్కరలు పోస్ట్‌కార్డ్‌పై మీ ఫోన్ నంబర్, వివరమైన అడ్రస్‌తో సహా క్రింది అడ్రస్‌కు పంపండి. సమాధానం అవసరమైన వారు రిప్లైకార్డులు, కవర్లు పెట్టి పంపండి.

**'అద్భుతఘడియ' ప్రార్థనా శిఖరం(డా.యం.యస్.శాంతవర్ధన్) పోస్ట్‌బాక్స్306,గుంటూర్-522004.ఇండియా.**

---

**అద్భుత ఘడియ సుమధుర క్రైస్తవ గీతాల కేసెట్లు, దైవజనులు శాంతవర్ధన్ గారి సాక్ష్య, దైవసందేశాల కేసెట్లు**
కావలసినవారు నేడే మాకు వ్రాయండి.వివరాలకు ఫోన్లు: 8019834285, 0863-2354536
Good News Messengers, EL-SHADDAI Church,
D.No.27-7-5, Kannavari thota 4th Line, GUNTUR-522004, A.P. (INDIA)

---

## శక్తి చేత బలము చేతకాదు

అనేక నెలలుగా దైవజనులు శాంతవర్ధన్‌గారి స్వానుభావాలను ఈ శీర్షిక క్రింద వేలాది మంది చదివి ఎంతగానో ఆత్మీయ మేలులు పొందినట్లు మాకు తెలిపారు. ఇంతవరకు వెలువడినదంతా మొదటి భాగముగా వొక చక్కని పుస్తక రూపములో ముద్రించాలని ప్రార్థనా పూర్వకంగా తలపెడ్తున్నాం. ఈ గ్రంథ ముద్రణలో ఆర్థికంగా సహకరించగోరే వారు మమ్ములను సహకరించమనవి.
---ఎడిటర్.

---

## అత్యవసరము

అమెరికాలోని వొక క్రైస్తవ కుటుంబంలో పరిచర్య జరిగించి, ఇద్దరు చిన్న బిడ్డలను సిద్ధపరచి బడికి పంపుటకుగాను అమెరికాకు multiple visa కలిగిన 20 ఏండ్ల నుండి 50 ఏండ్ల మధ్య వయసు కలిగిన క్రైస్తవురాలైన విశ్వాసి కావలెను. బస, భోజన వసతి కలిగించి నెలకు 600 అమెరికన్ డాలర్లు పారితోషికంగా ఇవ్వబడును. నేడే మమ్మును సంప్రదించండి.
ఫోన్: (0863)2354536; 8019834285.

---

**సమృద్ధిజీవం ఉచిత కరస్పాండెన్స్ కోర్సులు**

**'సమృద్ధిజీవం' ఉచిత కరస్పాండెన్స్ కోర్సులు(తెలుగు, ఇంగ్లీషు భాషలలో)చేయదలచినవారు నేడే మాకు మీ అడ్రస్‌తో పాటు ఫోన్ నంబర్‌ను సవివరంగా నేడే మాకు వ్రాయండి**

**మా అడ్రస్: సమృద్ధిజీవం కోర్సులు,శ్రీ.M.S.వికాంత్ వర్ధన్,డైరెక్టర్, పోస్ట్‌బాక్స్318, గుంటూరు-522004.**



## బైబిల్ టీచర్

# దీర్ఘాయుష్షు

రచన:
బిషప్. శాంతవర్ధన్‌గారు

1. యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట దీర్ఘాయుష్షునకు కారణము. భక్తిహీనుల ఆయుష్షు తక్కువైపోవును.(సామె10:27).
2. నావలన నీకు దార్ఘాయువు కలుగును. నీవు జీవించు సంవత్సరములు అధికమగును(సామె9:11)
3. దుర్లాభమును ద్వేషించువారు దీర్ఘాయుష్మంతుడగును(సామె28:16)
4. దేవుని ఆజ్ఞలు దీర్ఘాయువును, సుఖజీవనముతో గడుచు సంవత్సరములును, శాంతిని నీకు దయచేయును(సామె3:2).
5. ఆయుష్షు నిమ్మని అతడు నిన్ను వరమడుగగా నీవు దానిని అతనికి అనుగ్రహించి యున్నావు. సదాకాలము నిలుచు దీర్ఘాయువు నీవతనికి దయచేసియున్నావు(కీర్తన21:4).
6. యెహోవాయే నీ ప్రాణమునకును, దీర్ఘాయుష్షునకును మూలమైయున్నాడు(ద్వితి.కా.30:20).
7. దేవుని ప్రేమించుము.....అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతని తప్పించెదను.....ఘనపరచెదను..... ఉత్తరమిచ్చెదను.....తోడైయుందును.....అతనిగొప్ప చేసెదను. దీర్ఘాయువు చేత అతనిని తృప్తిపరచెదను(కీర్తన91:13-14).

## వరుడు కావలెను

1. M.A.(Eng),M.Ed. చదివిన విశ్వాసియైన యువతికి రాయలసీమ, హైదరాబాదు ప్రాంతము వారై యుండి విశ్వాసియైన వరుడు కావలెను(5.7,28సం॥)C(PRA-GTL).
2. B.Sc.,D.E.d,B.Ed., చదివిన గౌడ కన్వర్ట్ యువతికి B C (OR) OC కులానికి చెందిన విశ్వాసియైన వరుడు కావలెను(5.3,30సం॥),(GOV-HUZ).
3. M.A.(Eng)B.Ed. చదివి హైదరాబాదులో లెక్చరర్‌గా పనిచేస్తున్న యువతికి వరుడు కావలెను.(ఎత్తు5.6,27సం॥) (GKK-PON).
4. M.Pham. Final yaer చదువుతున్న 5.2ఎత్తు గల యువతికి వరుడు కావలెను.(VDR-TEN).
5. M.A.(Eng)B.Ed. చదివిన 36 సం॥రాల యువతికి వరుడు కావలెను.(GPK-PON).

## వధువు కావలెను

1. M.Sc. Organic Chemistry చదివి Matrix Company లో జాబ్ చేస్తున్న రెడ్డి కులానికి చెందిన విశ్వాసియైన యువకునికి చదివిన అదే కులానికి చెందిన విశ్వాసియైన వధువు కావలెను(5.10,26సం॥),(BCR-MAT).
2. B.Tech. చదివి I.B.M. Bangalore లో జాబ్ చేస్తూ సం॥రానికి 6లక్షల రూపాయలు జీతం సంపాదిస్తున్న యువకునికి దేవుని యందు భయభక్తులు కలిగిన యువతి కావలెను.(29సం॥),(DA-BUC).
3. M.C.A. పూర్తి చేసి Civil Services Exams కి Prepare అవుతున్న రజక కులం నుండి దేవున్ని నమ్ముకొన్న బిడ్డకు వధువు కావలెను.(దేవున్ని నమ్ముకున్న బిడ్డె ఏకులమైనా పర్వాలేదు),(SSR-TEN).

## స్థానిక, జాతీయ, అంతర్జాతీయ వార్తలు

1. కడప M.P శ్రీ.జగన్‌మోహన్‌రెడ్డిగారిపై C.B.I దాడులు.
2. జన్‌లోక్‌పాల్ బిల్లు కోసం ఢిల్లీలో నిరవధిక దీక్ష చేస్తున్న అన్నాహజారే.
3. హైకోర్టు ఛీఫ్ జస్టిస్ సౌమిత్రసేన్‌పై అభిశంసనను రాజ్యసభలో ప్రవేశపెట్టారు.
4. 14Fను రద్దు చేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నారు. దీనితో హైదరాబాదు ఫ్రీజోన్‌గా కాకుండా 6జోన్‌లో భాగంగా వుంటుంది.
5. రాజ్యసభ వేయిరూపాయల నాణేల ముద్రణకు ఆగష్టు 11న ఆమోదం తెలిపింది.
6. U.P.A. ఛైర్‌పర్సన్ శ్రీమతి.సోనియా గాంధి ఆపరేషన్ నిమిత్తం అమెరికా వెళ్లారు.నలుగురు సభ్యులతో కూడిన బృందం A.I.C.C. పార్టీ వ్యవహారాలను చూసుకుంటారు.

## WEDDING BELLS - CONGRATULATIONS

1.Brijesh weds Jhansi Keren at Nellore.

## ప్రభువు నందు మృతులు

1.డా.పి.జాన్ వినయ్,ఆత్మకుర్. 2.శ్రీ.R.R.ఆచార్యమూర్తిగారు. హైదరాబాద్. 3.శ్రీమతి.యన్.మనోరమ విక్టర్ లాజరస్,గుంటూరు. ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం.పాఠకులు ఈ కుటుంబ సభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. –ఎడిటర్.

## 2011 జూలై - బైబిల్ క్విజ్ సమాధానాలు

(1) ౹౹తిమోతి4:20, (2) అపో.కార్య.20:35, (3) ౹౹రాజు7:9, (4) ఆది15:17, (5) కీర్తన94:15
(6) మార్కు12:40, (7) ఎస్తేరు8:9, (8) దాని2:46, (9) సామె30:1, (10) ౹కొరింథి15:45.

**విజేతలు:** ఎవరూలేరు.

## 2011 ఆగష్టు- బైబిల్ క్విజ్ ప్రశ్నలు

1.సొలొమోను వైభవం కంటే వైభవం కలవి ఏవి?
2. యోహాను యేసును ఏమని వర్ణించాడు?
3.తడి గుడ్డ మోహం మీద వేసి తన యజమానుడ్ని చంపిందెవరు?
4. దావీదు సహోదరీలు ఎవరు?
5.ఎవరు తన పితరులతో పాతిపెట్టమని కోరుకున్నారు?
6. హిజ్కియా రాజైనప్పుడు ఎన్ని ఏళ్ళవాడు?
7.రాజు భుజించు భోజనంను నిరాకరించిన యూదులు ఎవరు?
8. చనిపోయిన ఏ వ్యక్తి తల పట్టణాన్ని రక్షించింది?
9. హగ్గయి ఆరంభంలో ప్రధాన యాజకుడు ఎవరు?
10. రూపాంతరం పొందిన కొండ మీద యేసుతో కూడా ఎవరు ప్రత్యక్ష్యమయ్యారు?

మీ సమాధాన పత్రాలు ఆగస్టు 31వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ౹౹ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి.మా అడ్రస్ : **అద్భుతఘడియ, బైబిల్ క్విజ్,** P.O. Box : 306, **గుంటూరు-522 004. ఇండియా.**

### అద్భుతఘడియ యువతాపథకంలోని YOUNG PARTNERS కు ముఖ్య గమనిక

గతంలో మన అద్భుతఘడియ Young Partners లో చేరిన (ఈ సంవత్సరం చేరినవారుకాదు) వారు మీ ప్రస్తుత ఫోటోలను, మీ ప్రస్తుత వివరాలను మాకు పంపి మీ latest వివరాలను మా Computer లో పొందుపరచటానికి సహకరించమనవి. మీరు ప్రస్తుతం ఏం చేస్తున్నారో, ఎక్కడున్నారో, ఎలా వున్నారో మీ కోసం బలంగా ప్రార్థించే నిమిత్తం మేము తక్షణం మీ ప్రస్తుత వివరాలన్నిటిని తెలుసుకోగోరుతున్నాం.

### మీ బిడ్డలను మన అద్భుతఘడియ YOUNG PARTNERS పథకంలో నేడే చేర్చండి

మీ బిడ్డల బంగారు భవిత నిమిత్తం నేడే మీ పిల్లలను మన అద్భుతఘడియ young partners లో చేర్పించండి. Good News Messengers పరిచర్య నిమిత్తం వొక్కొక్కరికి రూ. 2000/–లు కానుకతో పాటు ఆ బిడ్డ నేటి 2 Passport Size ఫోటోలు, పుట్టినతేది, చదువు, వారి జీవితానికి అవసరమైన అక్కరలను వివరంగా మాకు వ్రాసి పంపండి.

**గమనిక :** ఈ కానుక మొత్తానికి 4 కంతులలో కూడా వొక్కొక్కటి రూ. 500/–లు చొప్పున పంపవచ్చును.

### మీ కానుకలు పంపాల్సిన విధానం

Good News Messengers వారి 12 రకాల పరిచర్యల నిమిత్తం మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా౹౹ M.S. శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,**